మీ డాక్టర్ కల మా NEET
ఆన్ లైన్ కోచింగ్ తో ...
Scholoria
The New Era of Learning

# BNS
BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ అఫ్ న్యూ భారత్




సంపుటి - 01 సంచిక -75 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 24-03-2026 మంగళవారం పేజీలు : 6

## ముఖ్యమంత్రి కావాలని కోరిక ఉంది

### మల్లారెడ్డి షాకింగ్ కామెంట్స్




## హర్మూజ్ జలసంధిలో ఇరాన్ 'టోల్ గేట్'

### ఒక్కో నౌక ప్రయాణానికి రూ.16 కోట్లు వసూలు!



పశ్చిమాసియా లో యుద్ధం పీక్స్‌కు చేరిన వేళ వ్యూహాత్మకమైన హర్మూజ్ జలసంధి పై ఇరాన్ పట్టు బిగిస్తోంది. తాజాగా, ఈ జలసంధి గుండా ప్రయాణించే ఒక్కో వాణిజ్య నౌక నుంచి 2 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు 16.7 కోట్ల రూపాయలు రవాణా రుసుము వసూలు చేస్తున్నట్లుగా ఇరాన్ జాతీయ భద్రతా కమిటీ సభ్యుడు, ఎంపీ అలాద్దీన్ బ్రౌజెర్డి వెల్లడించారు.

యుద్ధ ఖర్చుల కోసమే వసూళ్లు..

ఓ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడిన బ్రౌజెర్డి.. ఇజ్రాయెల, అమెరికా కూటమితో జరుగుతున్న యుద్ధం వల్ల కలిగే ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. 47 ఏళ్ల తర్వాత హర్మూజ్ జలసంధిపై ఇరాన్ తన పూర్తి సార్వభౌమాధికారాన్ని, శక్తిని చాటుకుంటోందని అన్నారు.. తమ జలాల గుండా వెళ్లే నౌకలు తప్పనిసరిగా ఈ రుసుము చెల్లించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.

చమురు రవాణాపై ప్రభావం..

ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే చమురులో దాదాపు 20 శాతం ఈ జలసంధి గుండానే వెళ్తుంది. మార్చి మొదటి వారం నుంచి ఇరాన్ ఈ మార్గాన్ని మెజారిటీ దేశాలకు మూసివేసింది. కేవలం ఇరాన్ మిత్రదేశాలు ముందస్తు అనుమతితో వెళ్లడానికి అనుమతి ఇస్తుండగా, మిగిలిన నౌకలపై భారీ పన్నులు విధిస్తోంది. మరోవైపు ఇరాన్ చర్యలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. హర్మూజ్ జలసంధిని వెంటనే తెరవాలని, లేనిపక్షంలో ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లు, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామని 48 గంటల డెడ్‌లైన్ పెట్టారు.

## మధు రిడ్జ్ పార్క్ అపార్ట్‌మెంట్ దేనికీ పనికిరాదు




## యువకుడిని క్రూరంగా హతమార్చిన దుండగులు




# ఎంఎస్ఎంఈలే ఆర్థిక బలం

## సేవల రంగం ఆధిపత్యం

- 17.22 లక్షల యూనిట్లు నమోదు
- 79% సేవల రంగంలోనే
- జీఎస్వీలో సేవల కీలక పాత్ర
- ట్రేడ్, హోటల్ రంగం దూసుకెళ్తోంది
- రవాణా, కమ్యూనికేషన్ వృద్ధి జోరు
- డిజిటల్ , ఈ-కామర్స్ కొత్త అవకాశాలు
- గ్రామీణ జిల్లాలకు అవసరమైన ప్రోత్సాహం
- హైదరాబాద్‌కు అధిక ప్రాధాన్యం




రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో సేవల రంగం ఆధారిత సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) కీలక పాత్ర పోషిస్తున్నట్లు తాజాగా సోషియో ఎకనామిక్ సర్వే స్పష్టం చేసింది. ఉపాధి సృష్టి, పారిశ్రామిక ఉత్పత్తి పెంపు, ఎగుమతుల విస్తరణలో ఎంఎస్ఎంఈలు ప్రధాన శక్తిగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా ఆవిష్కరణలు, ఔత్సాహికతకు పునాది వేస్తూ సమగ్ర, సుస్థిర ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నాయి. 2025 డిసెంబర్ 22 నాటికి రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 17,22,031 ఎంఎస్ఎంఈ యూనిట్లు నమోదయ్యాయి. వీటిలో 13,74,100 యూనిట్లు(79.8 శాతం) సేవల రంగంలో కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో సేవల రంగం ఆధిక్యతను స్పష్టంగా చూపుతున్నది.

రాష్ట్ర స్థూల విలువ పెరుగుదలలో కీలక పాత్ర

2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రస్తుత ధరల వద్ద రాష్ట్ర స్థూల విలువ పెరుగుదలలో సేవలు, దాని ఉపరంగాల పాత్ర గణనీయంగా ఉంది. రియల్ ఎస్టేట్, డ్వెల్లింగ్ యాజమాన్యం, ప్రొఫెషనల్ సేవలు కలిపి 23.4 శాతం వాటాతో అగ్రస్థానంలో నిలిచాయి. ట్రేడ్, రిపేర్, హోటల్స్, రెస్టారెంట్ల రంగం 20.8 శాతం వాటాను నమోదు చేసింది. రవాణా, నిల్వ, కమ్యూనికేషన్, ప్రసార సేవలు 8.4 శాతం, ఇతర సేవలు 8.6 శాతం, ఫైనాన్షియల్ సర్వీసులు 5 శాతం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 2.4 శాతం వాటా కలిగి ఉన్నాయి. సేవల ఉపరంగాల వృద్ధిరేటు పరంగా.. ట్రేడ్, రిపేర్, హోటల్స్, రెస్టారెంట్ల రంగం 16.8 శాతం వృద్ధితో ముందంజలో నిలిచింది. రవాణా, నిల్వ, కమ్యూనికేషన్ సేవలు 14.1 శాతం, ఇతర సేవలు 13.1 శాతం, ఫైనాన్షియల్ సర్వీసులు 12.2 శాతం, రియల్ ఎస్టేట్, ప్రొఫెషనల్ సేవలు 11.7 శాతం వృద్ధిని నమోదు చేశాయి. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 5.9 శాతం వృద్ధితో మితమైన పెరుగుదల కనబరిచింది. ఈ గణాంకాలు రాష్ట్రంలో వాణిజ్యం, రవాణా, కమ్యూనికేషన్, రియల్ ఎస్టేట్ వంటి సేవల రంగాలు వేగంగా విస్తరిస్తున్నాయని స్పష్టం చేస్తున్నాయి. డిజిటల్ సేవలు, లాజిస్టిక్స్, ఈ-కామర్స్ అభివృద్ధితో సేవల రంగంలో కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయి.

మిగతాది 2 లో..

## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరుతో మోసం

### QNET సంస్థపై పోలీసుల దాడులు




మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరుతో అమాయక ప్రజలను, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులను నిలువునా ముంచుతున్న ఌచీజు సంస్థపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న ఈ భారీ మోసపూరిత నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు పోలీసులు ఏకకాలంలో దాడులు చేపట్టారు.

## రైతన్నలకు బిగ్ షాక్..

### తగ్గిన యూరియా తయారీ!




ఇరాన్ యుద్ధంలో మన భారతదేశంలోని రైతులకు కష్టాలు వచ్చేలాగా కనిపిస్తున్నాయి. హర్మూజ్ జల సంధి మూతపడిన నేపథ్యంలో ఇండియాకు రావలసిన ఎల్ ఎన్జి సరఫరా పూర్తిగా నిలిచిపోయినట్లు తెలుస్తోంది.

## హైకోర్టులో దానం కేసు విచారణ




## ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులకు రిలీఫ్..ఇకపై ప్రతి వారం బిల్లులు




## పాకిస్థాన్‌లో చమురు మంటలు 200 శాతం పెరిగిన ధరలు




# కాంగ్రెస్ పాలనలో 'నిర్బంధం'

## ఆరు గ్యారెంటీలు ఎక్కడ: బీజేపీ ఎమ్మెల్యేలు




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ పైశాచికంగా వ్యవహరిస్తోందని బీజేపీ ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఆర్భాటంగా ప్రకటించిన 'ఆరు గ్యారెంటీలను' రెండేళ్లు గడిచినా అమలు చేయలేదని ఆయన మండిపడ్డారు. హామీల అమలు కోరుతూ బీజేపీ చేపట్టిన 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని అడ్డుకోవడంపై ఎమ్మెల్యే పాయల్ శంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న రాత్రి నుండే రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, గతంలో కేసీఆర్ పాలన కంటే దారుణమైన నిర్బంధం ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో కనిపిస్తోందని విమర్శించారు. ఇదే పద్ధతి అవలంబించిన బీఆర్ఎస్‌ను ప్రజలు గద్దె దించారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు కూడా అదే గతి పడుతుందని ఆయన హెచ్చరించారు.

అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు, చేస్తున్న ఖర్చులకు అస్సలు పొంతన లేదని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆరోపించారు. ఆడబిడ్డలకు నెలకు రూ. 2500, తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు వంటి ఆకర్షణీయమైన హామీలను గాలికి వదిలేశారని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని, ఇలాంటి అరెస్టులకు బీజేపీ భయపడదని స్పష్టం చేశారు. అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, హామీలు అమలు చేసే వరకు తమ పోరాటం ఆగదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు.

## మూసీ పరివాహక ప్రజలకు సీఎం రేవంత్ భరోసా




## పాకిస్థాన్‌కు సైనిక రహస్యాలు లీక్..

### ఐ ఎఫ్ సివిలియన్ ఉద్యోగి అరెస్ట్




## ఇరాన్‌తో యుద్ధం వేళ..

### అమెరికాకు రూ.7525 కోట్ల నష్టం



BNS BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్



## మధు రిడ్జ్ పార్క్ అపార్ట్‌మెంట్ దేనికీ పనికిరాదు
## సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

గాంధీ సరోవర్ ప్రాజెక్టులో భాగంగా భూములు కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్న మధు రిడ్జ్ పార్క్ అపార్ట్‌మెంట్ భవిష్యత్తులో ఎందుకూ పనికిరాదని, దానిని ఎవరూ కొనబోరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం శాసనమండలిలో హైదరాబాద్ నగరాభివృద్ధిపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసలు గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం తాము ఆ అపార్ట్‌మెంట్ కావాలని అడగలేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'వాళ్లకు సమస్య ఉందని చెబుతున్నా కొందరు వినిపించుకోవడం లేదు. గాంధీ సరోవర్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 98 ఎకరాల డిఫెన్స్ భూమిని ఇస్తోంది. టూరిజం శాఖ వద్ద మరో 100 ఎకరాల భూమి ఉంది. మధు రిడ్జ్ పార్క్ అపార్ట్‌మెంట్ తీసుకోకపోయినా ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టుతో ఎలాంటి ఇబ్బంది లేదు' అని క్లారిటీ ఇచ్చారు. అయితే, 2005-06లో ఆ అపార్ట్‌మెంట్‌కు అనుమతులు పొందినప్పుడు దానిని ఒక చిన్న నాలా కింద చూపించి, కేవలం 9 మీటర్ల బఫర్ జోన్‌తో పర్మిషన్ తెచ్చుకున్నారని సీఎం గుర్తు చేశారు. కానీ 2012, 2016 నిబంధనల ప్రకారం బఫర్ జోన్ పరిమితి 50 మీటర్లకు చేరడంతో అది ఇప్పుడు మూసీ నది పరివాహక ప్రాంతంగా మారిపోయిందన్నారు. '50 మీటర్ల నిబంధన ప్రకారం మార్క్ చేస్తే.. నేడు సగం అపార్ట్‌మెంట్ బఫర్ జోన్‌లోనే ఉంది. రేపు భవిష్యత్తులో ఆ ఫ్లాట్లను అమ్ముకోవడానికి లేదా కొనుక్కోవడానికి ఎవరూ ముందుకు రారు. ఒకవేళ వాళ్లకు ఇష్టమైతే, ఆ భూమిని ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం అప్పగిస్తే.. నిబంధనల ప్రకారం నష్టపరిహారం ఇచ్చి ప్రత్యామ్నాయం చూపించడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు'అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## మూసీ పరివాహక ప్రజలకు సీఎం రేవంత్ భరోసా..
## శాసన మండలిలో కీలక ప్రకటన

ఢిల్లీ తరహాలో హైదరాబాద్ కాలుష్య నగరంగా మారకూడదనే ఉద్దేశంతోనే తాము 'హిల్ట్' పాలసీని తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నగరాభివృద్ధిపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన శాసన మండలిలో మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన తో పాటు నగరం అంతటా ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామని వెల్లడించారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి భూమి కూడా ఎక్కువగా అవసరం ఉండదని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి అనేక సంస్కరణలు తీసుకువస్తున్న తమ ప్రభుత్వానికి ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు.

మూసీ ప్రక్షాళనకు ప్రతిపక్షాలు కలిసి రావాలి..

ప్రస్తుతం నగరంలో మూసీ ప్రక్షాళన అత్యవసరమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు. గుజరాత్ లో సబర్మతి నది ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని గుర్తు చేస్తూ.. హైదరాబాద్ లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకని ఆయన ప్రశ్నించారు. అడ్డుకోవడం పక్కన పెట్టి, ఏవైనా మంచి సలహాలు ఇస్తే కచ్చితంగా స్వీకరిస్తామని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూసీ వల్ల ప్రజలు పడుతున్న కష్టాలు చూసిన వారెవరూ ఈ ప్రక్షాళనను అడ్డుకోరని పేర్కొన్నారు. ఒకవేళ నేరుగా చెప్పడానికి ఇబ్బందిగా ఉంటే మంత్రులతో ఒక కమిటీ వేస్తానని, వారికైనా తమ సూచనలు తెలియజేయాలని కోరారు.

మూసీ పరివాహక ప్రాంత వాసులకు భరోసా..

మూసీ ప్రక్షాళనలో భాగంగా ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులవుతున్న ప్రతి ఒక్కరినీ తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరినీ ఇబ్బంది పెట్టడం లేదని, బాధితులందరికీ మెరుగైన ఆశ్రయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నిర్వాసిత మహిళలు వ్యాపారం చేసుకోవడానికి అవసరమైన సహకారం కూడా అందిస్తామని తెలిపారు. 'ఏ ఒక్కరికీ నష్టం కలిగించం, అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తాం. ప్రతిపక్షాల ట్రాప్‌లో పడి ఆందోళన చెందవద్దు' అని సీఎం రేవంత్ రెడ్డి శాసన మండలి వేదికగా ప్రకటించారు.

## హైకోర్టులో దానం కేసు విచారణ

బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్ సభ్యత్వంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం హైకోర్టు విచారణ చేపట్టింది. కాంగ్రెస్ బీ ఫామ్‌పై ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు విన్నవించారు.

అనంతరం, స్పీకర్ తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఇటీవల దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులను ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు.. ఈ వ్యవహారంపై కౌంటర్ దాఖలు చేయాలని స్పీకర్‌తో పాటు ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణను కోర్టు ఏప్రిల్ 16కు వాయిదా వేసింది. ప్రస్తుతం ఈ కేసులో స్పీకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇచ్చే వివరణపైనే అందరి దృష్టి నెలకొంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం ఈ కేసు భవిష్యత్తులో ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

## ముఖ్యమంత్రి కావాలని కోరిక ఉంది
## మల్లారెడ్డి షాకింగ్ కామెంట్స్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి మరోసారి తనదైన శైలిలో చేసిన వ్యాఖ్యలు చేసి రాజకీయ వర్గాల్లో చర్చకు తెరలేపారు. అసెంబ్లీ వద్ద మీడియా చిట్‌చాట్‌లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి తో తనకున్న సంబంధం, తన సినిమా కోరికలపై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. రేవంత్ రెడ్డిని సీఎం చేసింది తాననేని అన్నారు. రెడ్డి సామాజిక వర్గంలో ఆయనంత దమ్మున్న నాయకుడు మరొకరు లేరనే విషయాన్ని తమ రెడ్డి సంఘం మీటింగ్‌లోనే చెప్పానన్నారు. అవసరమైతే ఆ వీడియో కూడా చూపిస్తానని మల్లారెడ్డి కామెంట్ చేశారు.

ఎవరు ఏమన్నా తామిద్దరం అన్నదమ్ములమని స్పష్టం చేశారు. ఇటీవల దర్శకుడు హరీష్ శంకర్ తనను 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో విలన్ పాత్ర కోసం అడిగారని, కానీ తాను ఆ ఆఫర్‌ను తిరస్కరించానని చెప్పుకొచ్చారు. తనకు వెండితెరపై ఒక్కసారైనా ముఖ్యమంత్రి పాత్ర పోషించాలని కోరికగా ఉందన్నారు. అలాంటి అవకాశం వస్తే తప్పకుండా నటిస్తానని తన మనసులోని మాటను బయటపెట్టారు. ప్రస్తుతం మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా రేవంత్ రెడ్డి గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## యువకుడిని క్రూరంగా హతమార్చిన దుండగులు

నగరంలోని సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో దారుణ హత్య చోటుచేసుకోవడం స్థానికంగా తీవ్ర భయాందోళనలు రేకెత్తించింది. మొయిన్‌బాగ్ మసాన్ గట్టి ప్రాంతంలో 31 ఏళ్ల లయీక్ అనే యువకుడిని గుర్తుతెలియని వ్యక్తులు క్రూరంగా హత్య చేసిన ఘటన సంచలనం సృష్టించింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంతోష్‌నగర్ ఏసీపీ ఠాకూర్ సుఖదేవ్ సింగ్, ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తును స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

ప్రస్తుతం హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. వ్యక్తిగత వైరం, పాత గొడవలు లేదా ఇతర కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఇటీవలి కాలంలో సంతోష్‌నగర్ పరిధిలో హత్యలు చోటుచేసుకోవడం ప్రజల్లో ఆందోళనకు కారణమవుతోంది. గతంలో కూడా ఇలాంటి ఘటనలు నమోదై, వ్యక్తిగత విభేదాలే ప్రధాన కారణమని పోలీసులు వెల్లడించిన సందర్భాలు ఉన్నాయి. ఈ ఘటన పై పూర్తి వివరాలు ఇంకా వెలుగులోకి రావాల్సి ఉండగా, నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## పాకిస్థాన్‌లో చమురు మంటలు
## 200 శాతం పెరిగిన ధరలు

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా 'హార్మూజ్ జలసంధి' మూతపడటంతో చమురు దిగుమతులు నిలిచిపోయాయి. దీంతో అనేక దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్‌కు పొరుగు దేశం పాకిస్థాన్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత దారుణమైన ఇంధన సంక్షోభంలో కూరుకుపోయింది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా 'హార్మూజ్ జలసంధి' మూతపడటంతో చమురు దిగుమతులు నిలిచిపోయాయి. దీని ప్రభావంతో పాక్ ప్రభుత్వం ఈ నెలలో చమురు ధరలను భారీగా పెంచింది. తాజాగా మార్చి మొదటి వారంలో లీటరుకు 55 రూపాయల మేర పెంచడంతో, ప్రస్తుతం అక్కడ లీటర్ పెట్రోల్ ధర రూ. 321.17కు, డీజిల్ ధర రూ. 335.86కు చేరుకుంది. పెరిగిన ధరలతో రవాణా వ్యవస్థ స్తంభించిపోవడంతో సామాన్యులపై నిత్యావసరాల భారం రెట్టింపు అయ్యింది.

మరోవైపు వంట గ్యాస్ ధరలు కూడా పాకిస్తాన్ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. ప్రస్తుతం పాకిస్థాన్‌లో 11.8 కిలోల గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర రూ. 2,664.88 వద్ద ఉంది. ఇంధన కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం ఇప్పటికే 'వర్క్ ఫ్రమ్ హోమ్', విద్యాసంస్థలకు సెలవులు వంటి పొదుపు చర్యలను ప్రకటించింది. విలాసవంతమైన వాహనాల్లో వాడే 'హై ఆక్టేన్' ఇంధనంపై లెవీని ఏకంగా 200 శాతం (లీటరుకు రూ. 300) పెంచడం గమనార్హం. ఈ సంక్షోభం ఇలాగే కొనసాగితే పెట్రోల్ ధర లీటరుకు 500 రూపాయలు దాటే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరుతో మోసం
## 'QNET' సంస్థపై పోలీసుల దాడులు

మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరుతో అమాయక ప్రజలను, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులను నిలువునా ముంచుతున్న QNET సంస్థపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న ఈ భారీ మోసపూరిత నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు పోలీసులు ఏకకాలంలో దాడులు చేపట్టారు. ఈ మేరకు నగరంలో 25 పోలీస్ బృందాలు రంగంలోకి దిగి నగరంలోని వివిధ ప్రాంతాల్లో సోదాలు నిర్వహిస్తున్నాయి. కేవలం తెలంగాణలోనే కాకుండా, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక లోనూ ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి.

ఐటీ ఉద్యోగులే టార్గెట్..

అధిక లాభాలు, ఆకర్షణీయమైన ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు అంటూ QNET ప్రతినిధులు ప్రధానంగా ఐటీ ఉద్యోగులను టార్గెట్ చేస్తున్నారు. వారిని నమ్మించి, బ్యాంకులతో మాట్లాడి లోన్లు ఇప్పించి.. ఆ లోన్ మొత్తాన్ని క్యూనెట్‌లో పెట్టుబడిగా పెట్టించి నిందితులు బురిడీ కొట్టిస్తున్నారు. ఈ మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్న 20 మంది కీలక నిందితులను పోలీసులు ఇప్పటికే గుర్తించారు. అయితే బంజారాహిల్స్, మధురానగర్, మాసాబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్లలో నమోదైన క్యూనెట్ కేసుల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న అధికారులు, ఆ కేసులన్నింటినీ సీసీఎస్ కు బదిలీ చేశారు.

గుట్టుచప్పుడు కాకుండా దందా..

పెట్టుబడి పెడితే చాలు లక్షలు వస్తాయంటూ తప్పుడు ప్రచారంతో ఐటీ ఉద్యోగులను ఈ ఉచ్చులోకి లాగుతున్నారు. దీంతో మోసపోయిన బాధితులు వరుసగా ఫిర్యాదులు చేయడంతో పోలీసులు ఈ నెట్‌వర్క్‌పై నిఘా పెట్టి అసలు బాగోతాన్ని బయటపెట్టారు. ప్రస్తుతం నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి.

## పాకిస్థాన్‌కు సైనిక రహస్యాలు లీక్..
## ఐఏ ఎఫ్ సివిలియన్ ఉద్యోగి అరెస్ట్

భారత వైమానిక దళానికిచెందిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని పాకిస్థాన్ హ్యాండ్లర్లకు చేరవేస్తున్నాడనే ఆరోపణలపై ఓ సివిలియన్ ఉద్యోగిని రాజస్థాన్, ఎయిర్‌ఫోర్స్ ఇంటెలిజెన్స్ అధికారులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కు చెందిన 36 ఏళ్ల సుమిత్ కుమార్ అస్సాంలోని చబువా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో మల్టీ టాస్కింగ్ స్టాఫ్ గా పనిచేస్తున్నాడు. దాదాపు 2023 నుంచి పాకిస్థానీ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో టచ్‌లో ఉన్న సుమిత్ డబ్బు కోసం భారత సైనిక రహస్యాలను వారికి విక్రయిస్తున్నట్లుగా విచారణలో తేలింది. ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల మోహరింపు, మిస్సైల్ సిస్టమ్స్‌తో పాటు అస్సాంలోని చబువా, రాజస్థాన్‌లోని బికనీర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్లకు సంబంధించిన కీలక అధికారుల వివరాలను సోషల్ మీడియా ద్వారా పాక్ హ్యాండ్లర్లకు చేరవేసినట్లుగా అధికారులు గుర్తించారు. కాగా, ఈ ఏడాది జనవరిలో జైసల్మేర్‌లో ఝబ్రారామ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేయగా.. అతడి విచారణలో సుమిత్ కుమార్ పేరు బయటకు వచ్చింది. దీంతో నిఘా పెట్టిన ఇంటెలిజెన్స్ వర్గాలు పక్కా ఆధారాలతో అతడిని అదుపులోకి తీసుకున్నాయి. ప్రస్తుతం సుమిత్ కుమార్‌ను జైపూర్‌కు తరలించి 'అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్-1923' కింద కేసు నమోదు చేశారు.

## ఎంఎస్ఎంఈలే ఆర్థిక బలం
## సేవల రంగం ఆధిపత్యం

మొదటి పేజీ తరువాయి




గ్రామాల్లోనూ ప్రోత్సహించాలి..రాష్ట్రవ్యాప్తంగా గణాంకాలను గమనిస్తే ఇప్పటివరకు హైదరాబాద్‌కే ప్రాధాన్యత దక్కుతున్నట్లుగా తెలుస్తోంది. గ్రామీణ, గిరిజన జిల్లాల్లో సేవల రంగ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా ప్రాంతీయ అసమానతలు సైతం తగ్గే అవకాశం ఉన్నదని అంటున్నారు. సమతుల అభివృద్ధి సాధనలో సేవల రంగం కీలక పాత్ర పోషించనుందని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో సేవల రంగం ప్రధాన ఇంజిన్‌గా మారింది. నగరాల్లో ఉన్న బలమైన వ్యాపార వాతావరణాన్ని ఇతర జిల్లాలకు విస్తరించే విధంగా విధానాలు అమలు చేస్తే రాష్ట్ర అభివృద్ధి మరింత వేగం అందుకునే అవకాశముందని నిపుణులు పేర్కొంటున్నారు. ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నారాయణపేట, కుమురంభీం ఆసిఫాబాద్, జోగులాంబ గద్వాల్ వంటి గ్రామీణ, గిరిజన జిల్లాల్లో ఎంఎస్ఎంఈ యూనిట్ల సంఖ్య తక్కువగా నమోదైంది. ఈ ప్రాంతాల్లో సేవల రంగ వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా స్థానిక ఉపాధి అవకాశాలు పెరగడమే కాక ప్రాంతీయ అసమానతలు తగ్గే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

జిల్లాల వారీగా ఎంఎస్ఎంఈ యూనిట్లు: హైదరాబాద్ - 2,38,879, రంగారెడ్డి-1,63,776, మేడ్చల్-మల్కాజిగిరి - 1,21,568, నల్గొండ - 64,723, నిజామాబాద్ - 58,302, కరీంనగర్ - 51,875, ఖమ్మం - 49,164, సంగారెడ్డి - 46,594, సిద్దిపేట - 38,249, సూర్యాపేట - 38,113, మహబూబ్‌నగర్ - 38,036, హనుమకొండ - 37,362, వరంగల్ - 36,415, భద్రాద్రి కొత్తగూడెం - 29,060, మంచిర్యాల - 29,038, జగిత్యాల - 27,245, యాదాద్రి భువనగిరి - 25,469, కామారెడ్డి - 25,331, వికారాబాద్ - 23,914, మెదక్ - 23,829, పెద్దపల్లి - 23,490, ఆదిలాబాద్ - 22,740, నిర్మల్ - 20,752, నాగర్‌కర్నూల్ - 20,741, మహబూబాబాద్ - 20,471, రాజన్న సిరిసిల్ల - 19,860, వనపర్తి - 16,122, జనగాం - 15,060, జోగులాంబ గద్వాల్ - 12,521, కుమురం భీం ఆసిఫాబాద్ - 11,082, జయశంకర్ భూపాలపల్లి - 9,446, నారాయణపేట - 9,358, ములుగు - 5,515 మొత్తం - 17,22,031.

## రైతన్నలకు బిగ్ షాక్..తగ్గిన యూరియా తయారీ!

ఇరాన్ యుద్ధంలో మన భారతదేశంలోని రైతులకు కష్టాలు వచ్చేలాగా కనిపిస్తున్నాయి. హర్మూజ్ జల సంధి మూతపడిన నేపథ్యంలో ఇండియాకు రావలసిన ఎల్ ఎన్జి సరఫరా పూర్తిగా నిలిచిపోయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇండియా వ్యాప్తంగా యూరియా ఉత్పత్తి 50 శాతానికి పడిపోయినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. గ్యాస్ కొరత వల్ల గెయిల్, ఐఓసీ లాంటి సంస్థలు యూరియా ప్లాంట్లకు సప్లై కూడా పూర్తిగా తగ్గించాయి.

దీని ఫలితంగా వచ్చే ఖరీఫ్ సీజన్ కు అవసరమైన 180 లక్షల టన్నుల యూరియా లభ్యతపై ఇప్పుడు కొత్త ఆందోళన నెలకొంది. ప్రస్తుతం మన ఇండియాలో కేవలం 62 లక్షల టన్నుల నిల్వలు మాత్రమే ఉన్నాయి. అదే సమయంలో చైనా నుంచి కూడా దిగుమతులు పూర్తిగా తగ్గిపోయాయి. అయితే యూరియా సమస్య ఉన్న నేపథ్యంలో ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోడీ దీనిపై ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా యూరియా సప్లై చేయాలని ఇప్పటికే అధికారులను ప్రధాని నరేంద్ర మోడీ అలెర్ట్ చేశారు.

యుద్ధం కారణంగా ఎరువులు, ఇంధనం, నిత్యవసర వస్తువుల కొరత అసలు రాకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఖరీఫ్ కోసం ఎరువుల నిలువలు పెంచాలని స్పష్టం చేశారు ప్రధాని నరేంద్ర మోడీ. విద్యుత్ కొరత రాకుండా బొగ్గు సరఫరా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఫార్మా, కెమికల్ రంగాలకు కావాల్సిన ముడి పదార్థాల కోసం ఇతర దేశాల నుంచి ప్రత్యామ్నాయలను వెతకాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులకు రిలీఫ్..
## ఇకపై ప్రతి వారం బిల్లులు !

ఇందిరమ్మ ఇండ్లపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఏ కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండరాదని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని వెల్లడించారు భట్టి. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పై బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తోన్న విమర్శలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. త్వర త్వరగా ఇళ్లను నిర్మించుకోవాలని ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులకు విజ్ఞప్తి చేస్తున్నానని వివరించారు. ప్రతి వారం అందుకు సంబంధించిన బిల్లులు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వానిది అంటూ కీలక ప్రకటన చేశారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.

అర్హులైన వాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం కోసం తమ సర్కార్ తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయాలను ప్రతిపక్షాలు కావాలనే విమర్శిస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని కుటుంబాలకు వర్తించేలా లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేస్తామని కీలక ప్రకటన చేశారు. దీనివల్ల ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రతా లభిస్తుందని భీమా వ్యక్తం చేశారు భట్టి విక్రమార్క. ఇప్పటివరకు ఉన్న పరిమితులను తొలగించి నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని వివరించారు.

## ఇరాన్‌తో యుద్ధం వేళ..
## అమెరికాకు రూ.7525 కోట్ల నష్టం !

ఇరాన్‌తో యుద్ధం జరుగుతోన్న సంగతి తెలిసిందే. అయితే, ఈ యుద్ధం నేపథ్యంలో అగ్ర రాజ్యం అమెరికాకు ఊహించని షాక్ తగిలినట్లు కథనాలు వస్తున్నాయి. పశ్చిమాసియాలోని అమెరికన్ మిలిటరీ బేస్ లపై ఇరాన్ వైమానిక దాడులు జరుపుతూనే ఉంది. ఈ దాడుల్లో నేపథ్యంలో అమెరికాకు రూ.7525 కోట్లు నష్టం వాటిల్లినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. యుద్ధం మొదలైన తొలి రెండు వారాల్లోనే ఈ నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నాయి బీబీసీ, సిఏస్ఐఎస్ లాంటి అంతర్జాతీయ సంస్థలు. బోర్డాన్ లోని థార్ రాడార్ వ్యవస్థ ధ్వంసం కావడం వల్ల సుమారు రూ. 4000 కోట్ల వరకు నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లు యూఎస్ డిఫెన్స్ సిస్టన్ని ఛేదించి ఈ విధ్వంసాలు సృష్టించినట్లు సమాచారం. అటు అగ్రరాజ్యం అమెరికాకు ఆయుధాల ఎగుమతులను ఐరోపా దేశం స్విట్జర్లాండ్ నిషేధించిన సంగతి తెలిసిందే. యుద్ధం కొనసాగుతున్నంత కాలం.. ఆయుధాల ఎగుమతుల్ని అనుమతించబోమని స్విట్జర్లాండ్ వెల్లడించింది. ఇరాన్‌తో యుద్ధంలో పాల్గొంటున్న దేశాలకు ఆయుధాల ఎగుమతి లైసెన్సు జారీ చేయలేమని కుండబద్దలు కొట్టింది. యుద్ధంలో ఉపయోగించే ఆయుధాల్ని అమెరికాకు ఎగుమతి చేయడం అనుమతించబోమని ప్రకటన చేసినట్లు సమాచారం.

## ఇరాన్‌తో యుద్ధం వేళ..
## అమెరికాకు రూ.7525 కోట్ల నష్టం !

ఇరాన్‌తో యుద్ధం జరుగుతోన్న సంగతి తెలిసిందే. అయితే, ఈ యుద్ధం నేపథ్యంలో అగ్ర రాజ్యం అమెరికాకు ఊహించని షాక్ తగిలినట్లు కథనాలు వస్తున్నాయి. పశ్చిమాసియాలోని అమెరికన్ మిలిటరీ బేస్ లపై ఇరాన్ వైమానిక దాడులు జరుపుతూనే ఉంది. ఈ దాడుల్లో నేపథ్యంలో అమెరికాకు రూ.7525 కోట్లు నష్టం వాటిల్లినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. యుద్ధం మొదలైన తొలి రెండు వారాల్లోనే ఈ నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నాయి బీబీసీ, సిఏస్ఐఎస్ లాంటి అంతర్జాతీయ సంస్థలు. బోర్డాన్ లోని థార్ రాడార్ వ్యవస్థ ధ్వంసం కావడం వల్ల సుమారు రూ. 4000 కోట్ల వరకు నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లు యూఎస్ డిఫెన్స్ సిస్టన్ని ఛేదించి ఈ విధ్వంసాలు సృష్టించినట్లు సమాచారం. అటు అగ్రరాజ్యం అమెరికాకు ఆయుధాల ఎగుమతులను ఐరోపా దేశం స్విట్జర్లాండ్ నిషేధించిన సంగతి తెలిసిందే. యుద్ధం కొనసాగుతున్నంత కాలం.. ఆయుధాల ఎగుమతుల్ని అనుమతించబోమని స్విట్జర్లాండ్ వెల్లడించింది. ఇరాన్‌తో యుద్ధంలో పాల్గొంటున్న దేశాలకు ఆయుధాల ఎగుమతి లైసెన్సు జారీ చేయలేమని కుండబద్దలు కొట్టింది. యుద్ధంలో ఉపయోగించే ఆయుధాల్ని అమెరికాకు ఎగుమతి చేయడం అనుమతించబోమని ప్రకటన చేసినట్లు సమాచారం.

## "సార్.. మటన్ ఉడకలేదు, కేసు పెట్టండి"
## తాడిపత్రిలో వింత ఘటన



అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఓ వింత ఘటన చోటు చేసుకుంది. ఉగాది పండగ పూట మాంసం ఉడకలేదని ఏకంగా పోలీస్ స్టేషన్‌కు కుక్కర్‌తో సహా వెళ్లడంతో పోలీసులు అవాక్కయ్యారు. తాడిపత్రికి చెందిన సోడాల హాజీ.. ఉగాది పండగ రోజు స్థానిక మాంసాహార దుకాణంలో తీసుకున్న మటన్ 20 విజిల్స్ వచ్చినా ఉడకలేదని, కుక్కర్ తో సహా పోలీస్ స్టేషన్ కు వచ్చాడు. పోలీసులు నేరస్థులను, దొంగలను చూసి ఉంటారు కానీ, ఇలా "కేసు పెట్టండి సార్.. నా మటన్ ఉడకలేదు" అంటూ కుక్కర్‌తో వచ్చిన బాధితుడిని చూసి ఒక్క క్షణం షాక్ అయ్యారు. అనంతరం అతనికి నచ్చజెప్పి పంపించి వేశారు గాని.. ఈ విషయం కాస్తా సోషల్ మీడియాకు చేరడంతో.. ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతోంది.

నెటిజన్స్ "శాంతి భద్రతల సమస్య కాదు.. ఇది వంటగది సమస్య!" అంటూ కొందరు కామెంట్స్ చేస్తుంటే, "ఆ మటన్ ముక్క బహుశా జిమ్ కెళ్లి బాడీ బిల్డ్ చేసిందేమో, అందుకే ఉడకట్లేదు" అని మరికొందరు కామెంట్ చేసారు. 'తాడిపత్రి మటన్ కేసు' అంటూ మరికొందరు జోక్స్ పేలుస్తున్నారు.

# కొల్లూరు ప్లాట్ల వివాదం --

## మెసారా ఇన్‌ఫ్రాతోనే యజమానుల ఐక్యత

కొల్లూరు భూముల అంశం మరోసారి కీలక మలుపు తిరుగుతోంది. ఎన్నో సంవత్సరాలుగా వివాదాలతో కొనసాగుతున్న ఈ వ్యవహారంలో ఇప్పుడు ఒక స్పష్టమైన దిశ కనిపిస్తోంది. చట్టబద్ధంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న కొత్త ప్లాట్ యజమానులు ఒకే వేదికపైకి వచ్చి, మెసారా ఇన్‌ఫ్రాతో కలిసి ముందుకు సాగాలని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. “మేమే అసలైన యజమానులు” అనే భావనతో వారు సంఘీభావాన్ని ప్రదర్శించడం ఈ అంశంలో ప్రధాన పరిణామంగా మారింది.

1984లో కొల్లూరు ప్రాంతంలోని భూములు చట్టబద్ధంగా ప్లాట్లుగా విభజించబడ్డాయి. అప్పటి నిబంధనలకు అనుగుణంగా ప్లాట్లు రూపొందించి, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వ్యవస్థ ద్వారా విక్రయాలు జరిగాయి. అనేక మంది సాధారణ కుటుంబాలు తమ జీవిత పొదుపులతో ఈ ప్లాట్లను కొనుగోలు చేశాయి. ఈ లావాదేవీలు పూర్తిగా చట్టపరమైన ప్రక్రియల ద్వారా జరిగాయని యజమానులు చెబుతున్నారు.

తరువాతి కాలంలో ఈ ప్లాట్లు పలుమార్లు చేతులు మారాయి. అయినప్పటికీ ప్రతి దఫా కూడా రిజిస్ట్రేషన్ ప్రక్రియను అనుసరించడం వల్ల చట్టబద్ధత కొనసాగిందని ప్లాట్ యజమానులు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ప్లాట్లను కలిగి ఉన్న వారికే అసలైన యాజమాన్య హక్కులు ఉంటాయని వారు స్పష్టం చేస్తున్నారు.

2002లో అవుటర్ రింగ్ రోడ్ ప్రతిపాదన వెలువడిన తరువాత కొల్లూరు ప్రాంతం ప్రాధాన్యం ఒక్కసారిగా పెరిగింది. నగర విస్తరణలో కీలక ప్రాంతంగా మారే అవకాశంతో ఈ ప్రాంతంపై రియల్ ఎస్టేట్ దృష్టి కేంద్రీకృతమైంది. ఇదే సమయంలో వివాదాలకు దారి తీసిన పరిణామాలు చోటుచేసుకున్నాయని యజమానులు చెబుతున్నారు.

ప్లాట్లుగా విభజించి విక్రయించిన భూములను తిరిగి ఎకరాలుగా చూపిస్తూ లావాదేవీలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. చిన్న చిన్న ప్లాట్లుగా ఉన్న భూములను పెద్ద భూభాగాలుగా మార్చి చూపించడం వల్ల అసలు ప్లాట్ యజమానుల హక్కులు ప్రశ్నార్థకంగా మారాయి. దీంతో ఈ వ్యవహారం న్యాయపరమైన పోరాటానికి దారి తీసింది.

ఈ వివాదం లోకాయుక్త దృష్టికి చేరిన తరువాత కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. చట్టబద్ధంగా జరిగిన రిజిస్ట్రేషన్ లావాదేవీల ప్రాముఖ్యతను గుర్తిస్తూ సూచనలు వెలువడినట్లు ప్లాట్ యజమానుల వర్గాలు చెబుతున్నాయి. ఇది కొత్త ప్లాట్ యజమానులకు ఒక గట్టి న్యాయబద్ధ ఆధారంగా మారింది.

లోకాయుక్త పరిణామాల అనంతరం ప్లాట్ యజమానుల్లో నమ్మకం పెరిగింది. తమ హక్కులు చట్టబద్ధమైనవేనన్న విశ్వాసంతో వారు ఇప్పుడు మరింత ఐక్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ ఐక్యతే ప్రస్తుతం కొల్లూరు అంశంలో ప్రధాన శక్తిగా మారింది.

ఈ నేపథ్యంలో మెసారా ఇన్‌ఫ్రా పాత్ర ప్రాధాన్యం సంతరించుకుంది. చట్టబద్ధంగా డబ్బులు చెల్లించి, ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్న సంస్థగా మెసారా ఇన్‌ఫ్రా గుర్తింపు పొందింది. అదే కారణంగా ప్లాట్ యజమానులు ఆ సంస్థపై విశ్వాసం ఉంచుతున్నారు.

మెసారా ఇన్‌ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ మారెళ్ల పెంచల సుబ్బారెడ్డి నాయకత్వం కూడా యజమానుల్లో నమ్మకాన్ని పెంచుతోంది. విలువలు, పారదర్శకతతో ముందుకు సాగుతున్న నాయకత్వంగా ఆయనకు ఉన్న గుర్తింపు, ప్లాట్ యజమానులను ఆకర్షిస్తోంది. సమస్యను చట్టబద్ధ మార్గాల్లో పరిష్కరించే దిశగా ఆయన కృషి చేస్తారని వారు భావిస్తున్నారు.

ఇప్పుడు కొల్లూరు ప్లాట్ యజమానులు ఒకే స్వరంతో చెబుతున్నారు -- “మెసారా ఇన్‌ఫ్రాతోనే మేము నడుస్తాం”. ఎటువంటి బలవంతం లేకుండా స్వచ్ఛందంగా ఆ సంస్థతో కలిసి ముందుకు సాగుతున్నామని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ సంఘీభావం ఉద్యమానికి మరింత బలం చేకూరుస్తోంది.

ప్రస్తుతం ఈ ఉద్యమం మూడు ప్రధాన అంశాల చుట్టూ తిరుగుతోంది -- చట్టబద్ధ రిజిస్ట్రేషన్లు, లోకాయుక్త ఆధారం, మెసారా ఇన్‌ఫ్రా నాయకత్వం. ఈ మూడు కలిసి సమస్య పరిష్కారానికి దారి చూపుతాయని యజమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మొత్తం మీద, కొల్లూరు ప్లాట్ల వ్యవహారం ఇప్పుడు ఒక స్పష్టమైన దశలోకి ప్రవేశించింది. కొత్త ప్లాట్ యజమానులే అసలైన యజమానులని నొక్కి చెబుతూ, మెసారా ఇన్‌ఫ్రాతో కలిసి ముందుకు సాగుతున్న ఈ ఐక్య ఉద్యమం విజయపథం వైపు దూసుకెళ్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

---

## పెంచలకొనలో హుండీ లెక్కింపు



నెల్లూరు జిల్లా రాపూరు (బి.యన్.యస్):- ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన రాపూరు మండలంలోని పెంచలకొన క్షేత్రంలో వెలసియున్న శ్రీపెనుశీల లక్ష్మీనరసింహస్వామి ఆదిలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం నందు 45రోజులకు గాను అనగా04-02-2026నుండి23-03-2026వరకు శ్రీవారి ఆలయం,ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయం మరియు శ్రీఆంజనేయ స్వామి ఆలయం హుండీల ద్వారా నగదు రూపంలో 52,20,244/- రూపాయలు,మరియు మిక్స్‌డ్ బంగారు ఆభరణాలు 000.070.200మిల్లీ గ్రాములు, వెండి ఆభరణాలు 001.550.000మిల్లి గ్రాములు మరియు విదేశీయులు వారి కరెన్సీ రూపంలో యు.యస్.ఏ, కువైట్, మాల్దీవులు, రిపియాస్, భూటాన్, కెనడాల ద్వారా స్వామి వారికి హుండీలో వచ్చింది. ఈ హుండీ లెక్కింపు పర్యవేక్షణ దేవాదాయ ధర్మాదాయ శాఖా నెల్లూరు జిల్లా అస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ప్రధానార్చకులు పెంచలకొన ఔట్ పోస్ట్ పోలీసు స్టేషన్ సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు పెంచలకొన బ్రాంచ్ మేనేజర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో స్టాఫ్ నర్స్ ఉద్యోగాల పేరిట ఘరానా మోసం.!




సూర్యాపేట (బీఎన్ఎస్): సూర్యాపేట జిల్లాలో స్టాఫ్ నర్సుల పేరిట ఘరానా మోసం చోటు చేసుకొంది. నిరుద్యోగులకు వల వేసి రూ 1.85 కోట్లు వసూలు చేసిన స్టోరీ ఇది. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన దుగ్యాల రఘురాం ఈ నేరానికి పాల్పడినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లోని డీఎంఈ కార్యాలయంలో పనిచేస్తున్న వాణి అనే మహిళతో కలిసి బాధితులను నమ్మించినట్లు సమాచారం.

సూర్యాపేటలోని జమ్మిగడ్డకు చెందిన నాగమణి అనే స్టాఫ్ నర్స్‌ను హైదరాబాద్‌లోని డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద కలిశాడు. ఆ తర్వాత రఘురామ్ స్కెచ్ వేసి రంగంలోకి దిగారు. వివిధ జిల్లాలకు చెందిన సుమారు 60 మంది నిరుద్యోగులను కలిసి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి నిరుద్యోగులను బురిడీ కొట్టించారు. ఒక్కొక్కరి నుండి 3 నుంచి 5 లక్షల వరకు వసూలు చేశారు. ఈ విధంగా 60 మంది నుండి రూ.1 కోటి 85 లక్షలు వసూలు చేశారు. ఆ డబ్బుతో ప్లాట్లు, కార్లు కొనుగోలు చేసిన రఘురాం చేతులెత్తేశారు. బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి పోలీసులు దర్యాప్తు మొదలు పెట్టారు.

## మా అబ్బాయి డ్రగ్స్ తీసుకోలేదు..!

### -మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్పష్టత




కడప జిల్లా (బిఎన్ఎస్) మార్చి 23:-మొయినాబాద్ ఫామ్ హౌస్ ఘటనపై కడప విమానాశ్రయంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ కు ఎటువంటి దురలవాట్లు లేవని అందువల్ల డ్రగ్స్ తీసుకునే అవకాశాలే లేవని తెలుపుతూ.కేసు విచారణ దశలో ఉన్నందున విశదీకరించి చెప్పడం మంచిది కాదు అన్నారు.ఈ ఘటనపై టిడిపి అధిష్టానానికి ప్రతి విషయాన్ని వివరిస్తూ నివేదికను ఇవ్వడం జరిగిందని తెలిపారు.

విచారణ పూర్తయిన తర్వాత పూర్తిస్థాయి వివరణ ఇస్తానన్నారు.పుట్ట మహేష్ యాదవ్ కు 2021లో హార్ట్ సర్జరీ జరిగిందని,డాక్టర్లు స్టంటు కూడా ఏర్పాటు చేశారన్నారు.జాగ్రత్తగా ఉండాలని సూచించారు.. గుండె 110-120 పల్స్ రేటు ఉండేలా జాగ్రత్త వహించాలని వైద్యులు సూచన ఇచ్చారు.. 130-140 దాటితే ప్రమాద స్థాయిని అని హెచ్చరించారు.. ప్రాణాపాయం ఉందని తెలిసి కూడా డ్రగ్స్ ఎలా తీసుకుంటారు అని అభిప్రాయపడ్డారు.

దీని మీద పుట్టా సుధాకర్ లెక్కలతో సహా ఆధారాలు వెల్లడించారు. ఈ ఘటన జరిగిన రోజు మహేష్ యాదవ్ గుండె పల్స్ రేటు కేవలం 97 మాత్రమే ఉంది..డ్రగ్స్ తీసుకుంటే గుండె పల్స్ రేటు 150 నుంచి 200 లోపు ఉండే అవకాశం ఉంది..కానీ మహేష్ పల్స్ రేటు లేదన్నారు..కాబట్టి ఆలోచన చేయాలన్నారు. . రక్తం తీసుకోకుండా రక్త పరీక్షల్లో పాజిటివ్ ఎలా వస్తుంది..రక్త పరీక్ష రిపోర్టు రావాలంటే 48 గంటల సమయం పడుతుంది.. ఢిల్లీ ఎయిమ్స్ లో రక్త పరీక్ష చేయించి రిపోర్టు కోసం అడిగితే 48 గంటల తర్వాత ఇచ్చారు..బ్లడ్ రిపోర్టు కూడా నెగిటివ్ వచ్చింది.. మొదటిసారి యూరిన్ (మూత్రం)పరీక్షలో నెగిటివ్ వచ్చింది.పది నిమిషాల్లోనే రిపోర్టు చెప్పారు.. రెండవసారి యూరిన్ శాంపిల్స్ తీసుకున్నప్పుడు ఐదు గంటల సమయం తీసుకున్నారు..ఎందుకంత సమయం పట్టింది దీనిని బట్టి మధ్యలో ఏం జరిగిందన్న అనుమానం వ్యక్తం చేశారు..

## మాగంటి గోపినాథ్ కుటుంబంలో మరో విషాదం

హైదరాబాద్లోని నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్ (ORR)పై నిన్న అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుమార్తెలు ప్రయాణిస్తున్న ఫార్చ్యూనర్ కారు బోల్తా పడింది. ఈ ఘటనలో ఆయన పెద్ద కుమార్తె అక్షర పరిస్థితి అత్యంత విషమంగా ఉందని సమాచారం. రెండో కుమార్తె దిశర స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. ప్రస్తుతం బాధితులకు గచ్చిబౌలిలోని AIG ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది.



## ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి..



విశాఖపట్నం (బీఎన్ఎస్) : విశాఖ లో అక్కయ్యపాలెం సచివాలయం 125 లలితా నగర్ సచివాయం లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 80వేలు లంచం తీసుకుంటూ ఉండగా వార్డు ఎడ్యుకేషన్ కం డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ పైలా రాజేష్ ను సచివాలయం లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు..

లలితా నగర్ లో నివాసం ఉంటున్న ద్వారాపురెడ్డి గంగ రాజ్యం అతని కుమారుడు గణేష్ కి రాసిన స్థిరాస్తి సెటిల్ మెంట్ డీడ్ ప్రాసెస్ చేయడానికి 90వేలు లంచం డిమాండ్ చేయగా 80వేలకు ఒప్పందం కుదిరింది.. లంచం ఇవ్వడం ఇష్టం లేని గణేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.. దీనితో రాజేష్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని, కోర్ట్ లో హాజరు పరచనున్నారు.. ఈ దాడుల్లో డి ఎస్ పి లు రమణ మూర్తి, హర్షిత, సి ఐ లు శ్రీనివాస్, వెంకట రావు సిబ్బంది పాల్గొన్నారు.. 1064 టోల్ ఫ్రీ ద్వారా ఏసీబీ నీ సంప్రదించ వచ్చు అని అధికారులు తెలిపారు..

## బూత్ లెవెల్ ఏజెంట్ నియమాకానికి కార్యకర్తలతో సమావేశం

### వైయస్ఆర్సీపీ మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ఏజెంట్ల నియామకం

కడప జిల్లా (బివిఎస్) మార్చి 23:-మైదుకూరు నియోజకవర్గంలోని బిఎల్ఎల నియామకంపై ఈరోజు మైదుకూరులోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామి రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్న ఈ సమావేశంలో బూత్ లెవెల్ ఏజెంట్ (బిఎల్ఎ)ల నియామకంపై శెట్టిపల్లె రఘురామిరెడ్డి దిశ నిర్దేశం చేశారు. ప్రతి పోలింగ్ బూత్ లో 1200 మంది ఓటర్లు ఉండేలా చూసుకోవాలని, పోలింగ్ బూతులు ఓటర్లకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వానికి సూచించాలని, 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా మైదుకూరు నియోజకవర్గ పరిశీలకుడు వాకమల్ల రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు కేపీలింగన్న, మున్సిపాలిటీ యువ నాయకులు మూలే భరత్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షరీఫ్, మాజీ ఎంపీటీసీ ఏవి సుబ్బారెడ్డి, మండలం వైస్ ఎంపీపీ రఘురాంరెడ్డి, నెట్టిపల్లి శివరా, మండల కన్వీనర్ నరసింహారెడ్డి,తో పాటు చాపాడు, ఖాజీపేట, దువ్వూరు మండలాలకు సంబంధించిన వైయస్సార్సీపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...



# గోపీనగర్ ఈద్గా భూమిపై ఆక్రమణ యత్నం

## కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతి

శేరిలింగంపల్లి, మార్చి 23:( బిఎన్ఎస్ మీడియా):

శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపీనగర్ కాలనీలో గల ఈద్గా భూమిని ఆక్రమించేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకోవాలని మోతీ మసీద్ ఈద్గా కమిటీ, జనచైతన్య ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన జీహెచ్ఎంసీ ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు మండల తహసీల్దార్ (డిప్యూటీ కలెక్టర్)కు వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు.



ప్రతినిధులు మాట్లాడుతూ సర్వే నంబర్ 64/1లో ఉన్న ఈద్గా భూమి దశాబ్దాలుగా ముస్లిం సమాజ ఆధీనంలో ఉందని తెలిపారు. ఇటీవల కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ, ఈద్గా వెనుక భాగంలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు.

ఈ అక్రమ నిర్మాణాల వల్ల స్థానికంగా బాపునగర్, గోపీనగర్, నెహ్రూనగర్ కాలనీల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, భవిష్యత్తులో శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

1973 నుంచే ఈ భూమి ఈద్గా ఆధీనంలో ఉన్నట్లు రికార్డులు ఉన్నాయని పేర్కొంటూ, ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే స్థల పరిశీలన చేపట్టి, జరుగుతున్న అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఆక్రమణల నుంచి ఈద్గా భూమిని రక్షించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జనచైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాజర్ఘాట్ రమేష్, మోతీ మసీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ జాకీర్ అహ్మద్, నెహ్రూనగర్ నూరానీ మసీద్ అధ్యక్షులు గఫ్ఫార్, బాపునగర్ హనుమాన్ యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కిషోర్ యాదవ్ ని కలిసిన బి.సి.సంఘము యువజన విభాగం కార్యదర్శి సాయి యాదవ్



నెల్లూరు జిల్లా రాపూరు (బి.యన్.యస్):- నెల్లూరు జిల్లా రాపూరు మండలం గండూరూపల్లికి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మతకాల సాయి యాదవ్ నెల్లూరు జిల్లా యాదవ్ భవన్ చైర్మన్ బోమ్మి కిషోర్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసారు. వారితో పాటు బి.సి.నాయకులు నెల్లూరు జిల్లా బి.సి.సంఘం ఉపాధ్యక్షులు ఛాన్ భాషా, జేట్ వేణు, సాయికృష్ణ యాదవ్, రాపూరు పంచాయతీ మాజీ సర్పంచ్ పిట్టబోయిన వెంకటసుబ్బయ్య యాదవ్, హేమచంద్రయాదవ్, అనిల్ తదితరులు ఉన్నారు.

# ప్రజా ఫిర్యాదులను నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలి..!

## జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశం

కడప జిల్లా (బిఎన్ఎస్) మార్చి 23:-జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్.పి గా బాధ్యతలు చేపట్టిన నాటినుండి"ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పాల్గొంటూ జిల్లా నలుమూలల ప్రజల నుండి వచ్చిన వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.మొత్తం 92 ఫిర్యాదులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చాయని తెలియజేశారు.



ఈ సందర్భంగా ఎస్పీ నచ్చికేత్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఫిర్యాదివి స్వీకరించారు.చట్ట పరిధిలో న్యాయం చేస్తామని ఫిర్యాదుదారులకు భరోసా ఇచ్చారు.

# హత్య కేసులో పురోగతి



గుంటూరు (బీఎన్ఎస్) హత్య కేసులో పురోగతి సాధించినట్లు గుంటూరు జిల్లా ఎస్పీ జిందాల్ వెల్లడించారు. ప్రతిపాడు మండలం ఏనమదల గ్రామ పరిధిలోని కాటూరి మెడికల్ కాలేజ్ వద్ద ఉన్న చెరువులో గుర్తుతెలియని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. చెరువు దగ్గర రక్తంతో తడిచిన గోతం ఉండటంతో అనుమానాస్పద మృతిగా దర్యాప్తు చేపట్టారు. పోలీస్ దర్యాప్తులో... బార్య ఉప్పుతల లక్ష్మీ మరో ముగ్గురితో కలిసి హతమార్చినట్లు గుర్తించినట్లు జిందాల్ వివరించారు. నిందితులు ఊరి వదిలి పారిపోతుంటే చాకచక్యంగా పట్టుకున్నట్లు వివరించారు. మృతుడు..బార్య లక్ష్మిపై అనుమానంతో మద్యం సేవించి వేధిస్తున్నాడన్న కారణంతో భర్త తన్నీరు వెంకటేశ్వర్లు (30) ని చంపినట్లు నిందితులు ఒప్పుకొన్నారు. ఈ దర్యాప్తులో పాలు పంచుకొన్న సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ఆస్పత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే



కడప (బిఎన్ఎస్) మార్చి 23:-ప్రొద్దుటూరు పట్టణంలోని జిల్లా ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పరిశీలించారు. పరిశీలనలో భాగంగా ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. కంటి చికిత్సకు సంబంధించి ఆధునికరిస్తున్న గదులను పరికించారు. అనంతరం ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడాదరు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులు కృషి చేయాలని సూచనలు తెలియజేశారు. ఆసుపత్రి లో వివిధ విభాగాలను పరిశీలించిన ఎమ్మెల్యేకి , ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకొన్నారు.

## "ఒక్క నిమిషం ఆలస్యం... భవిష్యత్తుపై ప్రభావం"

పరీక్షలు రాస్తున్న విద్యార్థులను ఉద్దేశించి వల్లూరు ఎస్సై శివనాగిరెడ్డి కీలక సూచనలు

కడపజిల్లా (బిఎన్ఎస్)మార్చి 23:- జిల్లాలో పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో వల్లూరు ఎస్సైశివనాగిరెడ్డి విద్యార్థులు,తల్లిదండ్రులకు గంభీరంగా సూచనలు చేశారు.ఇటీవల గణితం పరీక్షకు కొంతమంది విద్యార్థులు ఆలస్యంగా చేరుకున్న ఘటనను ఉదాహరణగా తీసుకుని, ఇకపై అలాంటి పరిస్థితులు రాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

విద్యార్థులకు సూచనలు:-

పరీక్ష అనేది జీవితాన్ని మలిచే కీలక దశ అని గుర్తుంచుకుని, నిర్లక్ష్యం చేయకుండా సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పరీక్ష కేంద్రానికి కనీసం అరగంట ముందే చేరుకోవడం అలవాటు చేసుకోవాలని చెప్పారు.చివరి నిమిషంలో తొందరపాటు,ఆందోళన వల్ల ఏకాగ్రత కోల్పోయే ప్రమాదం ఉంటుందని గుర్తుచేశారు.



# ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణానికి మార్చి 30 నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

## ఏర్పాట్లపై సమగ్ర తనిఖీలు నిర్వహించిన జేఈఓ శ్రీ వి.వీరబ్రహ్మం

కడపజిల్లా (బిఎన్ఎస్) మార్చి 23:-ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏప్రిల్ 1న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను మార్చి 30 నాటికి పూర్తి చేయాలని టీటీడీ జేఈఓ శ్రీ వి.వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు.

సోమవారం జేఈఓ అధికారులతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాలు,కళ్యాణ వేదిక వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

ఈసందర్భంగా ఆలయ నాలుగు మాడ వీధులు, క్యూలైన్లు, యాగశాల, సాంస్కృతిక వేదికలను పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణంలో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయడం, తాగునీటి సదుపాయాలను విస్తరించడం,భక్తులకు చల్లని వాతావరణం కల్పించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా లేజర్ లైటింగ్, ఎల్ఈడి తోరణాలు ఏర్పాటు చేసి ఉత్సవాలకు ఆధ్యాత్మిక శోభను పెంచాలని,ఆలయంలో ప్రత్యేక పుష్పాలంకరణలు చేపట్టి దర్శనానికి వచ్చే భక్తులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సూచించారు.అనంతరం అన్నప్రసాద భవనాన్ని పరిశీలించిన జేఈఓ, భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.




కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రసాద పంపిణీ కేంద్రాలు, క్యూలైన్లు, గ్యాలరీలు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇస్తూ అవసరమైనన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, అదనపు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు.శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ప్రతిబింబించేలా భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. కళ్యాణ వేదికపై తెలుగుదనం ఉట్టిపడేలా పుష్పాలంకరణలు చేయాలన్నారు.

# శోభాయాత్ర ప్రశాంతంగా సాగేలా ఏర్పాటు చేస్తున్నాం: సీపీ సజ్జనార్

హైదరాబాద్, మార్చి 23:




శ్రీరామ నవమిని పురస్కరించుకుని ప్రతిఏటా హైదరాబాద్‌లో వైభవంగా శ్రీరాముని శోభాయాత్రను నిర్వహిస్తారు. ఈ సారి కూడా శోభయాత్రను నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభించారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఉత్సవ కమిటీ నిర్వహకులతో సమావేశం అయ్యారు. నగరంలో శ్రీరాముని శోభయాత్రలో నిర్వాహకులు కొన్ని నియమాలను తప్పకుండా పాటించాలని చెప్పారు.

సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. 'శ్రీరామ నవమి ఉత్సవ కమిటితో సమన్వయ సమావేశం నిర్వహించాం. 16 ఏళ్లుగా శోభయాత్ర సమర్థవంతగా, విజయవంతంగా జరుగుతుంది. ఈ సారి కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తాం. అందరి సహకారంతో ఈ యాత్రను ప్రశాంతంగా సాగేల ఏర్పాట్లు చేస్తున్నాం. శోభాయాత్ర కమిటీ కొన్ని విషయాలను మా ముందు ఉంచారు.. వాటిని పరిశీలిస్తాం' అని ఆయన వెల్లడించారు.

'అలానే ప్రభుత్వ, పోలీస్ శాఖ తరఫు నుంచి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం. శోభాయాత్రకు సుమారుగా 3000 మంది పోలీసులు భద్రత విధుల్లో ఉంటారు. చైన్ స్నాచింగ్, ఇతర ఘటనలు జరగకుండా క్రైమ్ టీమ్స్ ను, షీ టీంలను మోహరిస్తాం. శోభాయాత్ర జరిగే తీరును డ్రోన్లతో పర్యవేక్షిస్తాము . ఈ యాత్ర సాగే మార్గాలు సీసీ టీవీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా నిరంతర నిఘాని కొనసాగిస్తాం. గతేడాది వెహికల్ బ్రేక్‌డౌన్ కారణంగా శోభాయాత్ర నెమ్మదించింది. ఈసారి అలాంటి సమస్యలు లేకుండా శోభాయాత్రను అనుకున్న సమయానికి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటాం' అని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు..

# కలెక్టరేట్ ముట్టడించిన బీజేపీ నేతలు

నిజామాబాద్ (బిఎన్ఎస్) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరియు ఎన్నికల హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ, ఈరోజు బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి చేశారు. పోలీసులు పార్టీ నాయకులను, కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేసినప్పటికీ, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జిల్లా కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేశారు.



రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో లక్ష కోట్ల రూపాయలు ప్రకటించినప్పటికీ జిల్లాలో ఉన్న ప్రధాన మైన నిజాం షుగర్ ఫ్యాక్టరీ కి ,ఎయిర్పోర్ట్ కు ,హైవే రోడ్లు మరమ్మత్తులకు డబ్బులు కేటాయించడానికి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను మరిచిపోయిందని, ఆ యొక్క హామీలను గుర్తు చేస్తూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా వారి యొక్క మెడలు వంచడానికి ఈ యొక్క నిరసన కార్యక్రమం చేపట్టామని ఆయన తెలిపారు. కలెక్టరేట్ ముట్టడి అనంతరం వారు జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం అందించి ప్రభుత్వానికి పంపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఎందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృషి చేయాలని వారన్నారు. లేని ఎడల ఇంకా ఉధృతంగా ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీని అడుగడుగునా ఎండ కడతామన్నారు.

ఈ యొక్క కార్యక్రమంలో ప్రమోద్ కుమార్, పాలెపు రాజు, దాంపల్లి జ్యోతి, పోల్కం వేణు, సంఘం అనిల్, ఓం సింగ్ నాయక్, నాయిడి రాజన్న, చింత ప్రసన్నారెడ్డి బొబ్బిలి వేణు, బంటు ప్రీతి, కల్పే అర్చన, శశాంక్ రెడ్డి, ఇప్పకాయల కిషోర్, చింతకాయల రాజేందర్, నిమ్మల శ్రావణ్,ఎర్రం సుధీర్, యాదాల నరేష్, మల్కా మహేందర్ ఆనంద్ రావు, శంకర్ రెడ్డి, జగన్ రెడ్డి, గడ్డం రాజు, జంగిటి ఆనంద్, దండు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దింటి కృష్ణ వంశీకి విశ్వగురు ఉగాది పురస్కారం




కొత్తపేట.. (బి ఎన్ ఎస్ )మార్చి 23..

మైక్రో ఆర్టిస్టుగా పేరు తెచ్చుకుని 20ప్రపంచ రికార్డులు సాధించి సినీరంగంలో అడుగుపెట్టిన కొత్తపేటకి చెందిన సినినటుడు పెద్దింటి కృష్ణవంశీ విశ్వగురు ఉగాది పురస్కారం అందుకున్నట్లు తెలిపారు.. కొత్తపేటకు చెందిన ప్రముఖ పురోహితులు డాక్టర్ పెద్దింటి రామం కుమారుడైన కృష్ణవంశీ చిన్నతనం నుంచి మైక్రో ఆర్టిస్ట్ గా అనుభవం సంపాదించారు.. సినిమా రంగంలో అడుగుపెట్టి కరిగే ఈక్షణంఓవరమై,కొత్తరంగుల ప్రపంచం,మాతృ, గాసిప్స్, ఆంధ్రులు అన్నపూర్ణ డొక్కాసీతమ్మ, సిరా,ట్రాన్సుర్ త్రిమూర్తులు,6.9, పందిరిమంచం సినిమాల్లో నటించారు. దీనిని పురస్కరించును కృష్ణవంశీని విశ్వగురు ఉగాది పురస్కారం అవార్డుకు ఎంపిక చేసినట్లు వంశీ తెలిపారు. ఆ మేరకు విశాఖపట్నం దాస్పల్లా హోటల్ ఫంక్షన్ హాలులో ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వ గురు సంస్థ వ్యవస్థాపకులు సత్యవోలు రాంబాబు ,విశాఖపట్నం పోలీసు కమిషనర్ శంకర్ భాగ్చి , ప్రముఖ సినీ నటుడు రాజీవ్ కనకాల చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు కృష్ణవంశీ తెలిపారు.

## బిఆర్ఎస్ నేతల మధ్య తోపులాట.. కూకట్పల్లి పార్టీ కార్యాలయంలో ఉద్రిక్తత

శేరిలింగంపల్లి, మార్చి 23: (బిఎన్ఎస్ మీడియా): బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకుల మధ్య తోపులాట చోటుచేసుకోవడం కలకలం రేపింది. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు స్థానిక సమస్యలపై చర్చించేందుకు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఆయన పార్టీ కార్యాలయంలో కలిశారు.

సమస్యలపై చర్చ జరుగుతున్న సమయంలో సీనియర్, జూనియర్ నాయకుల మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తినట్లు సమాచారం. సమావేశం ముగిసిన అనంతరం పార్టీ కార్యాలయం బయట మాటామాటా పెరిగి, మారబోయిన రవి యాదవ్, పొట్ట నరేందర్ యాదవ్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ వాగ్వాదం కాస్తా తోపులాటకు దారితీసినట్లు తెలిసింది.

ఈ ఘర్షణకు పార్టీ అంతర్గత సమస్యలే కారణమా, లేక వ్యక్తిగత విభేదాలా అన్నది స్పష్టత లేకపోవడంతో ప్రజలు, పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. సమాచారం అందుకున్న పార్టీ ఉన్నత వర్గాలు వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను శాంతింపజేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చినట్లు తెలిసింది.

## ఒంగోలు కార్పొరేటర్ ఎన్నికల బరిలో కుర్ర సాత్విక

### అమ్ములు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధం

ఒంగోలు నియోజకవర్గంలో రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి రాజకీయ వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. ఈ నేపథ్యంలో 50వ డివిజన్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు కుర్ర సాత్విక అమ్ములు ప్రకటించారు. కుర్ర సాత్విక అమ్ములు ఇంటర్నేషనల్ న్యూ విజన్ ఫౌండేషన్ సంస్థకు అంతర్జాతీయ వ్యవస్థాపకురాలు ఫౌండర్ మరియు చైర్పర్సన్గా సేవలందిస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా. ప్రజలకు దగ్గరగా ఉంటూ మంచి గుర్తింపు పొందిన ఆమె ఇప్పుడు రాజకీయ రంగ ప్రవేశం చేయడం గమనార్హం. తన భర్త కుర్ర రంగ నాయక్ నాని తో కలిసి మీడియాతో మాట్లాడిన సాత్విక అమ్ములు ప్రజల సమస్యలను. ప్రత్యక్షంగా పరిష్కరించాలనే లక్ష్యంతోనే ఎన్నికల బరిలోకి దిగుతున్నామని తెలిపారు. 50వ డివిజన్లో తాగునీరు పారిశుధ్యం రోడ్లు డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ఆమె పేర్కొన్నారు. అలాగే యువత, మహిళల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించి పారదర్శక పరిపాలన అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుర్ర రంగ నాయక్ నాని మాట్లాడుతూ తమ కుటుంబం ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుంటూ వస్తోందని ప్రజల ఆశీర్వాదంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఒంగోలు 50వ డివిజన్లో స్వతంత్ర అభ్యర్థిగా సాత్విక అమ్ములు పోటీ సిద్ధం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. రానున్న ఎన్నికల్లో ఈ పోటీ ఎలా మలుపు తిరుగుతుందో చూడాల్సి ఉంది.



## చట్టాలను లెక్కచేయకుండా నిషేధిత పదార్థాలను విక్రయించడం నేరం-సీఐ. విశ్వేశ్వర్



వంచనగిరి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా గుట్కా, పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న వ్యక్తిపై గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేశారు.

నిందితుడి వివరాలు: బొల్లం బిక్షపతి (తండ్రి: బక్కయ్య), వయస్సు 35 సంవత్సరాలు, వృత్తి: మారుతి ఇంటర్నెట్ , జనరల్ స్టోర్స్ నిర్వహణ, నివాసం: వంచనగిరి గ్రామం, గీసుగొండ మండలం.

వివరాలు: నిందితుడు విద్యాసంస్థలకు సమీపంలోనే నిషేధిత గుట్కా మరియు పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో షాపులో ప్రభుత్వ నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తులు లభించగా, సుమారు 12,190 విలువ గల సరుకును స్వాధీనం చేసుకుని నిందితునిపై కేసు నమోదు చేశారు.



## దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన అర్హులైన విభిన్న ప్రతిభావంతుల నుండి బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వివిధ శాఖలలో వివిధ కేటగిరిలకు రిజర్వు చేసిన 38 బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన అర్హులైన విభిన్న ప్రతిభావంతులు ఈ నెల 25వ తేదీ నుండి ఏప్రిల్ 8వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని వివరించారు. దరఖాస్తు చేసే అభ్యర్థి వయస్సు18 సంవత్సరాలు పైబడి ఉండాలని 2026 జూలై 1వ తేదీ నాటికి 52 సంవత్సరాలు నిండి ఉండరాదన్నారు. ఈ బ్యాక్ లాగ్ ఉద్యోగాల సూచనలు, దరఖాస్తు నమూనా ఆన్లైన్ లో దరఖాస్తు ప్రక్రియ https://gunturap.in/dw2026 వెబ్ సైట్లో చూడవచ్చని తెలిపారు. వివరాలకు 0863 2323329 ఫోన్ నంబరుకు సంప్రదించవచ్చని చెప్పారు.

## విశాఖ ఉక్కుకంటే పెద్ద ఫ్యాక్టరీ.. స్టీల్ సిటీకి ఫౌండేషన్ : సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

ఇది స్టీల్ ప్లాంట్కు శంకుస్థాపన కాదు.. స్టీల్ సిటీకి ఫౌండేషన్ అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం అనకాపల్లి జిల్లా నక్కలపల్లి మండలం రాజయ్యపేటలో ప్రపంచంలోనే అగ్రగామి స్టీల్ కంపెనీ ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ ఇండియా (ఏఎన్ఎంసీ) ఉక్కు కర్మాగారానికి కేంద్ర మంత్రులతో కలిసి, ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి పూజ చేశారు. శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇది దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ కాబోతోందని హర్షం వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో ఈ ప్రాంతం రూపురేఖలు మారబోతున్నాయని తెలిపారు. నక్కపల్లిలో కొత్త చరిత్ర సృష్టించబోతున్నామని అన్నారు. విశాఖ ఉక్కు కంటే పెద్ద ఫ్యాక్టరీ ఇక్కడ ఏర్పాటు కాబోతోందని అన్నారు. ఇది ఏపీ సత్తాను ప్రపంచానికి చాటి చెప్పే పరిశ్రమ అని కొనియాడారు.

ఉక్కు రంగంలో ఆర్సెలార్ మిట్టల్ ప్రపంచంలోనే నంబర్ వన్ అని, ప్రధాని మోడీ సహకారంతోనే ఈ పరిశ్రమ ఏర్పాటు సాధ్యమైందని అన్నారు. 20 నెలల్లో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని చేసి చూపించామని చంద్రబాబు అన్నారు. నాకు అన్ని రకాలుగా సహకరిస్తున్న పవన్ కల్యాణ్కు అభినందనలు అంటూ తెలియజేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటులో మంత్రి లోకేశ్ పాత్ర కీలకంగా పోషించారని చెప్పుకొచ్చారు.

## దక్కిలి బాలికల గురుకుల కళాశాలను వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆఖస్మికంగా తనిఖీ

### వెలుగు చూసిన దారుణాలు అన్నీ ఇన్నీకావు



ఉమ్మడి నెల్లూరు జిల్లా దక్కిలి (బి.యన్.యస్):-ఉమ్మడి నెల్లూరు వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని దక్కిలి మండల కేంద్రం నందు బాలయోగి బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యత డొల్లతనం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అఖస్మిక తనిఖీ తో బట్టబయలైంది.

సోమవారం దక్కిలి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల దినం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మధ్యాహ్నం వంటిదంట సమయానికి దక్కిలిలోని బాలికల గురుకుల కళాశాలను ఆకస్మికంగా కళాశాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న అనేక లోపాలు బహిర్గతం అయ్యాయి.విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం అత్యంత నాసిరకంగా ఉండటంతో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

“ఇది పప్పా లేక రసమా? మీ పిల్లలకు ఇలాగే వడ్డిస్తారా?” అంటూ సిబ్బందిని నిలదీశారు. 450 మంది విద్యార్థినులు ఉన్నప్పటికీ వందమందికి సరిపడేలా మాత్రమే కూరలు వండుతున్నారని గుర్తించారు.చాలీచాలని పరిమాణంలో, తక్కువ తాళింపు తో వండిన ఆకుకూరలు, రసంలా ఉన్న పప్పు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెరుగైన మెనూను అమలు చేస్తున్నప్పటికీ, ఇక్కడ మాత్రం ఆచరణలో విఫలమవుతున్నారని విమర్శించారు. ఉదయం ఇవ్వాల్సిన పాలు, గుడ్లు, స్నాక్స్ విద్యార్థినులకు అందడం లేదని వెల్లడించారు. అంతేకాకుండా, రాత్రి మిగిలిన రసాన్ని మళ్లీ వడ్డిస్తున్నారని ఆరోపించారు.ఇంత జరుగుతున్నప్పటికీ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, గురుకుల కళాశాలలో జరుగుతున్న దారుణాలపై సమగ్రంగా విచారణ జరిపించమని కోరుతామని తెలిపారు.గురుకులంలో పనిచేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకుని, అవసరమైతే ప్రక్షాళన చేసి, సమర్థులైన ఉద్యోగులను నియమించాలని సూచించారు. ప్రస్తుత భోజన సరఫరా సంస్థను రద్దు చేసి, కొత్త సంస్థకు బాధ్యతలు అప్పగించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్యంపై ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మాధవయ్యపాలెం PACS అధ్యక్షులు, మండల ఎంపీపీ, మండల వైస్ ఎంపీపీ, తహసీల్దార్, మండలం క్లస్టర్ ఇంచార్జీ, యూనిట్ ఇంచార్జీలు మండల ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులతో భార్య ఆత్మహత్య కేసు.... భర్తకు జీవిత ఖైదు

### సంగారెడ్డి కోర్టు సంచలన తీర్పు... మిగిలిన నిందితులకు విముక్తి

సైబరాబాద్ క్రైమ్, పటాన్చెరు: (బిఎన్ఎస్ మీడియా):

వరకట్న వేధింపులతో భార్య ఆత్మహత్యకు దారి తీసిన కేసులో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. పటాన్చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నం.11/2020, సెక్షన్ 304(డీ) ఐపీసీ కింద విచారణ జరిపిన ఈ కేసులో ప్రధాన నిందితుడు గువ్వల రాజశేఖర్ రెడ్డి (43)కు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ సంగారెడ్డి ×× అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి డా. పి.పి. కృష్ణ అర్జున గారు తీర్పు వెలువరించారు. ఞా2 నుంచి ఞా4 వరకు నిందితులను నిర్దోషులుగా ప్రకటించారు.

వివరాల్లోకి వెళితే... కర్నూలు జిల్లా చిన్నకొట్టాల గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి, సాఫ్ట్వేర్ ఇంజినీర్గా పనిచేస్తూ పటాన్చెరులోని సింఫనీ పార్క్ హోమ్స్లో నివసిస్తున్నాడు. 2016లో జరిగిన వివాహ సమయంలో బాధితురాలి కుటుంబం నుంచి రూ.28 లక్షల నగదు, 80 తులాల బంగారం కట్నంగా ఇచ్చినప్పటికీ, అనంతరం అదనపు కట్నం కోసం భర్తతో పాటు అత్తింటి వారు నిరంతరం వేధింపులకు గురిచేసినట్లు ఫిర్యాదు నమోదైంది.

2020 జనవరి 12న బాధితురాలు తన తల్లికి ఫోన్ ద్వారా వేధింపుల గురించి వివరించిన అనంతరం, అదే రోజు పటాన్చెరులోని తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కట్న వేధింపులే ఈ దారుణానికి కారణమని బాధితురాలి తల్లి పోలీసులను ఆశ్రయించింది.

దర్యాప్తులో నిందితుడు నిరంతరం మానసికంగా వేధింపులకు గురిచేసినట్లు నిర్ధారణ అయింది. బాధితురాలు పలుమార్లు తన కుటుంబ సభ్యులకు ఈ విషయాన్ని తెలియజేసినప్పటికీ, పరిస్థితుల్లో మార్పు రాకపోవడంతో తీవ్ర ఆవేదనలో ఈ చర్యకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు.

ఈ కేసులో నిందితులను 29-01-2020న అరెస్టు చేసి, డీఎస్పీ ఆర్. రాజేశ్వర్ రావు 10-03-2020న చార్జ్ షీట్ దాఖలు చేశారు. పూర్తి విచారణ అనంతరం కోర్టు ప్రధాన నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఇవ్వడం విశేషం.

## ఉద్యమకారుడికి అండగా అల్లం బాలకిషోర్ రెడ్డి

గీసుగొండ మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కోట ప్రవీణ్ (బాబు) అనారోగ్యంతో బాధపడుతూ, కిడ్నీలు పనిచేయక చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఇటీవల వెలుగులోకి రావడంతో స్పందించిన సామాజిక సేవకుడు అల్లం బాలకిషోర్ రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. తెలంగాణ సాధన కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన ఉద్యమకారులు నేడు ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఉండటం ఎంతో బాధాకరమని భావించిన ఆయన, వెంటనే స్పందిస్తూ 50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్వయంగా హాజరు కాలేకపోయినా, ఫోన్ ద్వారా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, అల్లం మర్రెడ్డి లను ఎంజీఎం ఆసుపత్రికి పంపించారు. అక్కడికి చేరుకున్న వారు ప్రవీణ్ను పరామర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పి సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీరగోని రాజ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ కోసం పోరాడిన యోధులను కష్టకాలంలో ఆదుకోవడం మన అందరి బాధ్యత వారి త్యాగాల పట్ల కృతజ్ఞతగా నిలబడటం సమాజపు ధర్మం అని పేర్కొన్నారు. అల్లం బాలకిషోర్ రెడ్డి ట్రస్ట్ ద్వారా పరకాల నియోజకవర్గంలోని తెలంగాణ ఉద్యమకారులను దత్తత తీసుకుని, వారి ఆరోగ్య మరియు ఆర్థిక సమస్యలకు అండగా నిలుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల కష్టాలను గమనించి వెంటనే స్పందించడం ద్వారా అల్లం బాలకిషోర్ రెడ్డి తన సేవాభావాన్ని మరోసారి చాటుకున్నారు. ఉద్యమకారుల పట్ల ఆయనకు ఉన్న గౌరవం, కట్టుబాటు ఈ చర్య ద్వారా స్పష్టమైంది. ఈ కార్యక్రమంలో గీసుగొండ మాజీ సొసైటీ చైర్మన్ రడం శ్రీధర్, గంగాదేవిపల్లి మాజీ సర్పంచ్ గోనె మల్లారెడ్డి, మనుగొండ గ్రామ నాయకులు తుప్పరి వికాస్, మదాసి రాంబాబు, గాడుదుల బొంద్యాలు, తుప్పరి ఉదయ్, గీసుగొండ ఉప సర్పంచ్ కోట ప్రమోద్, డౌడు సునీల్, డౌడు రాజేష్, దునికే కొమరయ్య, దూడ్డే శ్రీనివాస్, ఇనుముల ప్రభాకర్, ఉద్యమకారులు మిద్దాపాక విజయ్, గుర్రం రఘు, సంధ్యల సునీల్, ల్యాదేళ్ల ప్రవీణ్, మాజీ సర్పంచ్ జన్ను రేణుక, దళిత రత్న నమిండ్ల చిన్న స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లమెంట్, ఆటో యూనియన్ అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా వాణి కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డీసీ ని కలిసిన రాజన్న టీమ్

మూసాపేట్ మున్సిపల్ ఆఫీస్ లో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో రాజన్న టీమ్సభ్యులు బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డీసీ ని కలిసి పలు ప్రధానమైన సమస్యలపై ఫిర్యాదు చేశారు.ఎల్లమ్మ బండలోని కొత్త వాటర్ ట్యాంకు వద్ద రోడ్డు వేసి చాలా రోజులు అయినా కూడా పేరుకుపోయిన మట్టిని తొలగించలేదని వెంటనే తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే ఇట్టి వాటర్ ట్యాంక్ నుండి ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ బండ వాటర్ సప్లై అవుతున్న తరుణంలో వాటర్ ట్యాంక్ వద్ద భద్రత కరువైందని. రాత్రుల పూట గంజాయి తాగే బ్యాచ్ లు కూర్చొని గంజాయి సేవించడంతో పాటు స్థానికులకు అభద్రతను కల్పిస్తున్నారని, ఇ వాటర్ ట్యాంక్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి.. 24 గంటలు వాచ్మెన్ ఉంచడం ద్వారా అసాంఘిక చర్యలు ఏవి జరగకుండా స్థానికులకు మేలు చేయగలరని కోరారు. ఎల్లమ్మ బండలో భారతీయ విద్యాలయ స్కూల్ వద్దగల కమ్యూనిటీ హాల్ వద్ద కొంతమంది వ్యక్తులు ఇష్టారాజ్యంగా వారి పార్టీ బ్యానర్లు కమ్యూనిటీ హాల్ లోపల పెట్టడం వారి సొంత వాహనాలు అక్కడ పార్కు చేసుకోవడం

# సినిమా న్యూస్



## దయచేసి నాకు ఎక్కువ సినిమాల్లో అవకాశాలు ఇవ్వండి

ఒకప్పుడు టాలీవుడ్‌లో యాంగ్రీ యంగ్ మ్యాన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న సీనియర్ హీరో రాజశేఖర్, ఇప్పుడు సరికొత్త ప్రయాణాన్ని మొదలుపెట్టారు. ఆరోగ్య సమస్యల కారణంగా కొంతకాలం వెండితెరకు దూరమైన ఆయన, ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించి క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. యంగ్ హీరో శర్వానంద్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'బైకర్'. అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రాజశేఖర్ ఒక కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా, ఈ చిత్ర ట్రైలర్ విడుదల కాగా, దానికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ లభిస్తోంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రాజశేఖర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. తన మనసులోని బాధను, నిజాన్ని ఆయన నిర్మొహమాటంగా పంచుకున్నారు."ఈ సినిమాలో శర్వానంద్ మెయిన్ హీరో అయితే, నేను సెకండ్ హీరోగా చేస్తున్నాను. నిజం చెప్పాలంటే.. 'అయ్యో, నేను సెకండ్ లెవెల్‌కు పడిపోయానా?' అనే చిన్న బాధ నాలో కలిగింది.

ఒకప్పుడు సోలో హీరోగా వెలిగిన నాకు ఇది కొంచెం కష్టంగా అనిపించింది. కానీ మా పిల్లలు (శివాని, శివాత్మిక) నన్ను ఒప్పించారు. ఇప్పుడు నేను ఈ పరిస్థితులకు అలవాటు పడిపోయాను (అడ్జస్ట్ అయ్యాను)" అని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు, దర్శక నిర్మాతలకు ఆయన ఒక విన్నపం కూడా చేశారు. "నన్ను ఆదరించండి.. నాకు మరిన్ని సినిమాల్లో నటించే అవకాశం ఇవ్వాలని అందరినీ రిక్వెస్ట్ చేస్తున్నాను" అని కోరారు. రాజశేఖర్ లాంటి సీనియర్ స్టార్ ఇలా ఓపెన్‌గా తన మనసులోని మాట చెప్పడం అందరినీ ఆశ్చర్యపరిచింది. మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా పక్కా యాక్షన్ అండ్ ఎమోషనల్ డ్రామాగా రాబోతోంది. రాజశేఖర్ తన సెకండ్ ఇన్నింగ్స్‌లో క్యారెక్టర్ రోల్స్‌తో మెప్పిస్తారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

## 'డెకాయిట్' ధమాకా




టాలీవుడ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్, యంగ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'డెకాయిట్'. క్రేజీ డైరెక్టర్ షానీల్ డియో తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్‌ను అడివి శేష్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఎప్పుడూ సీరియస్ థ్రిల్లర్స్, ఇన్వెస్టిగేటివ్ సినిమాలతో మెప్పించే అడివి శేష్, ఈసారి అభిమానులకు ఒక సర్ప్రైజ్ ఇవ్వబోతున్నారు. 'డెకాయిట్' సినిమాలోని తదుపరి సాంగ్ త్వరలోనే విడుదల కాబోతోందని చెబుతూ.. ఈ పాటలో తను మొదటిసారి డ్యాన్స్ చేశానని వెల్లడించారు. "నేను మొదటిసారి డ్యాన్స్ చేశాను.. ఇది మీకు ఖచ్చితంగా నచ్చుతుందని ఆశిస్తున్నాను" అంటూ ట్విట్టర్ ద్వారా ఓ పోస్ట్ చేశారు.

శేష్ డాన్స్ అనగానే ఫ్యాన్స్ ఇప్పుడే ఖుషీ అయిపోతున్నారు. అంతేకాదు, ఈ పాటలో కొంతమంది ప్రత్యేక అతిథులు కూడా కనిపించబోతున్నారని శేష్ హింట్ ఇచ్చారు. ఆ గెస్ట్లు టాలీవుడ్ స్టార్లా లేక బాలీవుడ్ ప్రముఖులా అనేది ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది. ఈ చిత్రంలో బాలీవుడ్ దిగ్గజ దర్శకుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. అన్నపూర్ణ స్టూడియోస్, ఎస్ఎస్ క్రియేషన్స్, సునీల్ నారంగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై సుప్రియ యార్లగడ్డ మరియు సునీల్ నారంగ్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా, అటు అడివి శేష్‌కు ఇటు మృణాల్‌కు కెరీర్‌లో చాలా స్పెషల్ మూవీగా నిలవబోతోంది. ఏప్రిల్ 10న థియేటర్స్‌లోకి వచ్చేందుకు సిద్ధమవుతోంది.

## మల్టీ స్టారర్ చిత్రంలో కయ్యదు లోహర్!



వరుసగా తొమ్మిది బాక్సాఫీస్ విజయాలతో అదరగొట్టిన బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ఇటీవల తన కొత్త ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా నటించనున్నారు. ఎఫ్ 2, ఎఫ్ 3, సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్‌బస్టర్ ఎంటర్‌టైనర్‌ల తర్వాత అనిల్, వెంకటేష్ కలయికలో వస్తున్న ఐదవ చిత్రం కావడం విశేషం. అలాగే సంచలనాత్మక బ్లాక్‌బస్టర్ పటాస్ తర్వాత కళ్యాణ్ రామ్‌తో రెండవ చిత్రం. దర్శకుడు అనిల్ రావిపూడి దగ్గుబాటి, నందమూరి కుటుంబాల నుంచి వచ్చిన స్టార్స్‌ని కలిపి ఈ కొత్త చిత్రాన్ని ఒక క్లీన్, టిపికల్ అనిల్ ఎంటర్‌టైనర్‌గా అందరికీ కనెక్ట్ అయ్యే కథాంశంతో రూపొందిస్తున్నారు. 2027 సంక్రాంతి టార్గెట్‌గా తెరకెక్కబోతున్న ఈ చిత్రానికి సంబంధించి సాంకేతిక బృందం వివరాలు, ఇతర నటీనటుల వివరాలు ఇంకా తెలియజేయనప్పటికీ.. తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ బజ్ నెట్టింట వైరల్ అవుతున్నది. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ కయ్యదు లోహర్ కూడా ఓ ప్రత్యేక పాత్రలో కనిపించబోతున్నట్లు ఫిలిమ్ వర్గాల నుంచి సమాచారం. ఇప్పటికే ఫైనల్ కాగా.. త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.

## సక్సెస్ లేకపోయినా తగ్గేదేలే

టాలీవుడ్ సెన్సేషనల్ డాన్సింగ్ క్వీన్ శ్రీలీల ప్రస్తుతం కెరీర్ పరంగా అదృష్టం కలిసి రావడం లేదు. వరుస సినిమాల్లో నటిస్తున్నప్పటికీ, ఆమెకు ఆశించిన స్థాయిలో సక్సెస్ లభించడం లేదు. తాజాగా పవన్ కళ్యాణ్ సరసన నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' భారీ అంచనాల మధ్య విడుదలైనప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. దీంతో సోషల్ మీడియాలో నెటిజన్లు శ్రీలీలను టార్గెట్ చేసి దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. తనపై వస్తున్న ఈ విమర్శలు, నెగిటివిటీపై శ్రీలీల తాజాగా తనదైన శైలిలో స్పందించారు. గతంలో ఇలాంటి విషయాలు తనను ఎంతలా బాధించాయో వివరిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "సినిమా ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఈ ట్రోలింగ్ చూసి చాలా బాధపడేదాన్ని. ఒక్కోసారి తట్టుకోలేక చాలా ఏడ్చేదాన్ని కూడా.

అసలు ఇండస్ట్రీలో నేను కొనసాగగలనా? నా వల్ల అవుతుందా? అనే అనుమానంతో ఇక్కడి నుంచి వెళ్లిపోదామని కూడా అనుకున్నాను. అప్పుడు నేను చాలా సున్నిత మనస్కురాలిని" అని ఆమె తన గతాన్ని గుర్తు చేసుకున్నారు. అయితే ఇప్పుడు తను చాలా మారిపోయానని, ఇలాంటి విమర్శలను ఎదుర్కొనే ధైర్యం వచ్చిందని ఆమె చెప్పుకొచ్చారు. "సోషల్ మీడియాలో ఏదైనా నెగిటివిటీ చూసినప్పుడు, అది ఫేక్ అని తెలుసుకునే వారు కూడా ఉన్నారు. కానీ నిరంతరం నెగిటివిటీని చూస్తూ ఉంటే, అది తెలియకుండానే మన సొంత ఆలోచనలను, మన వ్యక్తిత్వాన్ని కూడా మార్చేస్తుంది. అందుకే ఇప్పుడు నేను వాటిని పట్టించుకోవడం తగ్గించాను" అని శ్రీలీల స్పష్టం చేశారు. వరుస పరాజయాలు ఎదురవుతున్నా, తన నటన, డాన్స్‌తో ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్న ఈ బ్యూటీ, త్వరలోనే ఒక భారీ హిట్‌తో మళ్ళీ ఫామ్‌లోకి రావాలని ఆమె అభిమానులు కోరుకుంటున్నారు.

